గురువారం, తెలంగాణ
10 జూలై 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం



# వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

## కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### లాంచనంగా వన మహోత్సవం ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 9 (నినాదం న్యూస్):** పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి బుధవారం బోధన్ పట్టణంలోని మధుమలంచ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లాంచనంగా మొక్కలు నాటి జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ, విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు



చేస్తోందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ, సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తోందని గుర్తు చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, తమ పిల్లలను అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ బడులలలో చదివించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పక్షం రోజులలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంపూర్ణ లక్ష్యం సాధించేలా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని అన్నారు. గత సంవత్సరం వన మహోత్సవం సందర్భంగా 43 లక్షల మొక్కలు నాటగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా



నిర్దేశించుకున్నామని, ఈ లక్ష్య సాధన కోసం ముందుగానే నర్సారీలలో మొక్కలను సిద్ధం చేసి, అనువైన ప్రదేశాలలో గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు అధికారులు, సిబ్బంది అందరినీ సన్నద్ధం చేశామని కలెక్టర్ వివరించారు. గత ఏడాది వన మహోత్సవం అమలులో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా, పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, దీని వల్ల ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయ వనరులు సమకూరుతాయని కలెక్టర్ అన్నారు. అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వాములు చేస్తూ, జిల్లాలో సంపూర్ణ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లై డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, స్థానికులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాలే శరణ్యం





**గుండాల జూలై 09 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె బుధవారం గుండాల మండలంలో విజయ వంతమైందని ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఈసం వెంకటమ్మ, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తిసత్యం అన్నారు. సమ్మె సందర్భంగా గుండాలలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బొడ్రాయి సెంటర్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగం తమ రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి చట్టాలను వెనక్కి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. గుండాల మండలంలో అంగన్వాడి .ఆశ. హమాలి, భవన నిర్మాణం. గ్రామపంచాయతీ, మోటార్ వర్కర్స్ తదితర అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గడ్డం నగేష్, వానపాకుల లాలయ్య, చేబోతు రవి, చింత నరసయ్య, బానోత్ చంద్యా, తాటి కృష్ణ, మెంతిని నాగేష్, ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం లాలయ్య, కొమరం సీతారాములు, బానోతు లాలు, పాయం ఎల్లన్న,టి యు సి ఐ నాయకులు కొమరం శాంతయ్య, కోడూరి జగన్, మొక్కనరి, సిఐటియు నాయకులు పాయం సారమ్మ, వట్టంపూలమ్మ, వాగబోయిన కౌసల్య, ఎస్.కె నజీమా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన మున్నేరుముంపు ప్రజలు

**ఖమ్మం,జులై 09(నినాదం):** స్థానిక 48వ డివిజన్ లోని పద్మావతి నగర్,వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, సారథి నగర్ ప్రాంత ప్రజలు గత మున్నేరు ప్రవాహంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి వర్షాకాలం అంటేనే ఆ ప్రాంత ప్రజల గుండెల్లో భయభ్రాంతులను నెలకొంటున్న పరిస్థితుల్లో ఒకవైపు అసంపూర్తిగా ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంతోనే సతమతమవుతున్న తరుణంలో ప్రభుత్వ అనాలోచిత గోళ్ళ పాడు ఛానల్ ఆధునికరణతో ప్రభుత్వ ఆసుపత్రి, నుంచి మామిళ్ళగూడెం ప్రాంతాల మీదుగా వచ్చే మురుగునీరును క్రింది భాగానికి కాకుండా పై ఎత్తు %ఖీజ×% గోడౌన్ వైపు మళ్లించే దిశగా చేస్తున్న కాలువ నిర్మాణ పనుల వలన మున్నేరు వరద తోనే అతలాకుతలమైతున్న మా జీవన పోరాటానికి ఈ గోళ్లపాడు ఛానల్ నిర్మాణంతో మా ఇల్లు పూర్తిస్థాయిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ముకుమ్మడిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక బై పాస్ రోడ్ పై వందలాది మంది నిర్వాసితులు కుటుంబ సమేతంగా మహిళలు, పిల్లలతో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాజీ





కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ సమస్యపై తక్షణమే అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి పునరాలోచన చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని న్యాయం చేయకపోతే వేరాదిమందితో భవిష్యత్తులో రోడ్డుపై బైఠాయించి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, మధు, మోటే కుమార్, తోకల ప్రభాకర్,ఆకుల సత్యం, నిమ్మల నవీన్, బ్యాటరీ గౌస్, ఎలక్ట్రీషియన్ గౌస్,చేతి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్,సాగర్అయ్యవిజయ్,రామకృష్ణ,వెంక టేష్, గురుస్వామి, వీర స్వామి, మేరీ శారద,వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

### ఎడపల్లి తహశీల్ కార్యాలయాన్ని

# తనిఖీచేసిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 9 (నినాదం న్యూస్):** ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 833 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ దత్తాత్రేయ తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను కూడా వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి మంజూరీలు తెలుపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయంలోని పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.



# కేంద్రం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలి

**ఖమ్మం, జులై 09(నినాదం):** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం రఘునాథపాలెం మండలం మంచుకొండ సెంటర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎం సిఐటియు .టి యు సి ఐ .ఏ ఐ యుకే ఎస్. ఏఐపీకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కార్మిక వర్గాలపై పని భారం పెంచుతూ కార్మికులపై పని భారం పెంచడమే తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి చట్టబద్ధం చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కావాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి. వేయాలని బడా బాబులకు ఓడిగం చేసే చట్టాలను వ్యతిరేకించాలని ఆయన కోరారు సిపిఐ ఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నో రద్దు చేయాలని అంగన్వాడి ఆశ వర్కర్ పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక పై పని భారం తగ్గించాలని అంగన్వాడి ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను రద్దు చేయాలని జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని భారత్ పాకిస్తాన్ రెండు పురుగు దేశాల మధ్య ఉద్రేకతలు పెరగడం వైమానిక దాడుల వల్ల మే 24 జరగాల్సిన సార్వతిక.. సమ్మె ఈరోజు జరుగుతా ఉంది రైతులపై కార్మికులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న పనివారాన్ని తగ్గించేవరకు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోత్. లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతన్న విధానాలను నివారించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలని కరెంటు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కెలాత్ .పాపారావు ధరావత్ లక్ష్మణ్ సిపిఎం మండల కమిటీ సభ్యులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు గూగులోత్. కుమార్. అబ్దుల్ బి. లక్ష్మణ్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఇస్లాం రమేష్ పార్టీ మండల బాధ్యులు పుప్పాల రామారావు నాగం సూర్యనారాయణ ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి కుప్పాల రామారావు పి వై ఎల్ మండల సహకార దర్శి కేలోత్ రవి కోనపుడి బిక్షమయ్య అజ్మీర శంకర్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్ మండల బాధ్యులు బాల కుమారి విజయ స్వప్న రామా దేవి రుక్మిణి శాంతాబాయి సిఐటియు బాధ్యులు విజయ రామా దేవి సరిత సుశీల శారద భద్రమ సంతోషి టి యు సి ఐ మండల బాధ్యులు చలమల లక్ష్మీనారాయణ భూక్య. రవి యార సంగీ వెంకటరామయ్య జటోతూ. చందులాల్ జి చరణ్ తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెతో స్తంభించిన పారిశ్రామిక, రవాణా వ్యవస్థ

### మణుగూరులో ఎరుపెక్కిన ఎర్రజెండాల ర్యాలీ

**మణుగూరు, జూలై 9 (నినాదం న్యూస్):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వము ఇటీవల దేశంలో అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సమ్మెలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సమ్మె ప్రభావము పారిశ్రామిక, రవాణా వ్యవస్థ పై, మరియు బొగ్గు ఉత్పత్తి పై భారీ ప్రభావం చూపింది. పారిశ్రామిక ప్రాంతంగా పేరు ఉన్న మణుగూరు మండలంలో సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మికుల సమ్మెతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అలాగే చెంతనే ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ లో కార్మికులు సమ్మె చేయడంతో విద్యుత్ ఉత్పత్తిలో కూడా భారీ ప్రభావం చూపినట్లు అధికారులు లెక్కలు బట్టి తెలుస్తుంది. అలాగే చెంతనే ఉన్న అశ్వాపురం మండలంలో భారజల కర్మాగారం లో విధులను బహిష్కరించి న కార్మికులుకేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సమ్మెలో పాల్గొన్నారు. దీంతో భారజల కర్మాగారంలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ కర్మాగారము దేశ భద్రత వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ఈ భారజల కర్మాగారం కార్మికులు ఒక్కసారిగా విధులు బహిష్కరించడం ఇదే ప్రథమమని అక్కడున్న కార్మిక సంఘాలు వెల్లడిస్తున్నాయి. అలాగే లారీలు ట్రాక్టర్లు ఆర్టీసీ సిబ్బంది విధులను బహిష్కరించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ మణుగూరు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. దీంతో బస్సులు లారీలు ట్రాక్టర్లు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ఒక్కరోజు సమ్మెతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. సమ్మెను పురస్కరించుకొని మణుగూరు పట్టణంలో ప్రతిపక్ష పార్టీలైన ఉభయ కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్మికులంతా ఐక్యంగా రోడ్డుపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వ విధానాలకు





వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడు విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ..... పదేళ్ల కాలంలో దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక చట్ట వ్యతిరేక విధానాలు తో కార్మిక వ్యవస్థ కుదేలైపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా దేశంలో అమలవుతున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వము కొత్తగా నాలుగు లేబర్ కోడ్ విధానాలతో కార్మికుల భవిష్యత్తు అంధకారంగా మారిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి పారిశ్రామిక చట్టాలను బిజెపి ప్రభుత్వము దేశంలో అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక రాజ్యపాలన చేస్తుందని ఆయన ఆరోపించారు. సార్వత్రిక సమ్మెనేపథ్యంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సింగరేణి కాలరీస్ గనుల వద్ద పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మోహరించారు. అలాగే భద్రాద్రి పవర్ ప్లాంట్ వద్ద పోలీసులను కూడా భారీగా మోహరించారు. భారజలకర్మ గారం వద్ద కూడా పెద్ద ఎత్తులో సెంట్రల్ ఫోర్స్‌ను మోహరించారు.

### జిల్లాలో ఏఐసిసి కార్యదర్శి

# వంశీచంద్ రెడ్డి పర్యటన

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, జులై 09(నినాదం):** 10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నుండి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా సంస్థాగత ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన ఎజెండా గా సమావేశాలు ఉంటాయని తెలిపారు. 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం, 2 గంటలకు పార్టీ ముఖ్యలతో సమావేశం, 3 గంటల నుండి అందుబాటులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని వంశీచంద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆటోల బంద్ విజయవంతం






**ఖమ్మం,జులై 09(నినాదం):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్ ,కొత్త బస్టాండ్, ఇందిరానగర్,ఎన్ టి ఆర్ సర్కిల్, మయూరి సెంటర్, కాల్వోడ్డు కూడలిలలో ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించి నిరసన ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించినటువంటి కార్మిక చట్టాలు సవరించి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల విధానాలను అనుసరిస్తుందని రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే అనే క్రూరమైన చట్టాల చేసిందని అన్నారు తక్షణమే అటువంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు , రవాణరంగ కార్మికులకు సామాజిక భద్రతా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ ఉపాధ్యక్షులు లోటస్ బాబా,జిల్లా కార్యదర్శి దేవా నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, రమేష్, నాగేంద్ర బాబు కార్యదర్శి భీంరావు , నవీన్ ,ఉపేందర్ ,కాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

### ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు



**ఖమ్మం,జులై 09(నినాదం):** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తారని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు అన్నారు. బుధవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలనుసారం గ్రామంలో 70 ఇంద్రమ్మ ఇల్లు రావడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు ముగ్గులు పోయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ అధ్యక్షుడు జొన్న బోయిన పాపులు ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ ముఖ్య అతిథులుగా దిరిశాల, పూర్ణ గ్రామ కాంగ్రెస్ పెద్దలు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 9 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మనిషికి నీటిని అందించే చెట్లు, ఆక్సిజన్ లభించేందుకు కావలసిన మూలాలు అడవులే అని చెప్పారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న నేపథ్యంలో పచ్చదనం పెంచితే వర్షాలు సమయానికి కురుస్తాయని, భూమి వేడి తగ్గుతుందని తెలిపారు. మొక్కల నాటకాన్ని సమర్థవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళు తుందన్నారు. జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో అడవీశాఖ కృషి చేస్తోందని తెలిపారు. వేప, గుల్‌మొహర్, సీతాఫలం, అల్లనేరేడు, చింత, కానుగ వంటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలతో పాటు, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ వంటి ఉద్యాన పంటల మొక్కలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువుల కట్టలు, రైతుల పొలాలు, అవెన్యూ లైన్లలో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించామని, ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయనున్నామని వివరించారు. అడవుల్లో పండ్ల మొక్కలు నాటితే కోతులు, ఇతర అడవి జంతువులు ఊర్లకు రాకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏం.సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి భోగ నికిత, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సుధాకర్ రావు, ఆర్డిఓ రవి ప్రసాద్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇందల్వాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చిన్న బాలరాజు, గంగాధర్, మాజీ ఐసిడిఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ

**గుండాల, జూలై 09(నినాదం):** వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ ఆధ్వర్యంలో గుండాల సిపిఎస్ పాఠశాల నందు బుధవారం డాన్ టూ డస్క్ కార్యక్రమం లో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల ఆధ్వర్యంలో 80 మంది నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రావణ్ కుమార్, కార్యదర్శి మానాల ఉపేందర్, గౌరవ అధ్యక్షులు మానాల వెంక టేశ్వర్లు, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, తాటి కొండ వీరన్న,అయిత శ్రీశైలం, అయిత నాగమల్లయ్య, శ్రీరంగం శ్రీనివాస్, పాలడుగు భారత్, పాఠశాల హెచ్ఎం రమేష్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శాబాసు రమణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, జులై 09(నినాదం):** ఖమ్మంలో శాబాసు రమణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మున్నూరుకాపు సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్, మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు తోట రామారావు , 51వ డివిజన్ మాజీ కార్పొరేటర్, మున్నూరకాపు సంఘం సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం , 17వ డివిజన్ అధ్యక్షులు శ్రీ పగడాల మోహన్ రావు ,17వ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఆకుతోట రాజశేఖర్ ,17వ డివిజన్ ఉపాధ్యక్షులు పద్మం వెంకటేశ్వర్లు ,60 వ డివిజన్ కార్యదర్శి పసుపు లేటి చరణ్ తేజ, 52వ డివిజన్ అధ్యక్షులు దాసరి మధు గారు, 49వ డివిజన్ అధ్యక్షులు మేడి పవన్, 48వ డివిజన్ కార్యదర్శి ఆకుల సత్యం , నిమ్మల నవీన్, కొండిశెట్టి వీరాస్వామి , బొందపాటి వెంకటపయ్య , గోవాడ శివ ప్రసాద్ , రావుల నర్సింహా రావు , తోకల ప్రభాకర్ , శాబాసు సాయి చరణ్ మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, జూలై 10, 2025


# శ్రమ దోపిడి విధానాలను మానుకోవాలి




**నర్సంపేట, జులై 9 (నినాదం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ విధానాలకు చరమగీతం పాడి శ్రామికులకు అనుకూలంగా పాలన కొనసాగించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం అయిన సందర్భంగా స్థానిక ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహజ సంపదను, ఆర్థిక వ్యవస్థను, మానవ శ్రమను పెట్టుబడుదారులకు కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా విధానాల రూపకల్పన చేస్తున్నా డాన్నారు. అందుకు అనుకూలంగా చట్టాలను రూపొందించి ఊడిగం చేస్తున్నదని ఆరోపించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు రాజకీయాల కతీతంగా ఉధృతం అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకొని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర చట్టాన్ని రూపొందించాలన్నారు.కార్మికులకు పాత చట్టాలను పునరుద్ధరించి కనీస వేతనం అమలు 26వేల రూపాయలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 గంటల పని దినం పెంపును ఉపసంహరించుకొని ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా అమలు చేయాలని రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు ఎగ్గని మల్లికార్జున్, నలివెల రవి, రాయినేని ఐలయ్య,జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు బ్లాక్ ఫిల్మ్ వాడితే జప్తు చేస్తాం

## జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివకుమార్



**జవహర్ నగర్, జులై 9(నినాదం న్యూస్):** నిబంధనలను ఉల్లంఘించి వాహనాలకు బ్లాక్ ఫిల్మ్ వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుని జప్తు చేస్తామని వాహనదారులను జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ హెచ్చరించారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేత్ సమీపంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బుధవారం బ్లాక్ ఫిల్మ్ ఉపయోగిస్తున్న.వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వాహనాలకు బ్లాక్ ఫిల్మ్ వాడటంతో నేరప్రవృత్తికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రోడ్డుపై ర్యాష్ డ్రైవింగ్ చేసిన, వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా మోతాదుకు మించి హారన్ వాడితే చర్యలు తీసుకుంటామని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను వాడాలని సూచించారు. బ్లాక్ ఫిల్మ్ వాడిన వాహనాల పై జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల కోసం పోరాడే ఏకైక విద్యా సంస్థ ఏబీవీపీ

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మైపాల్

## చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల జులై 9(నినాదం న్యూస్):** విద్యార్థుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ అని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురువ మైపాల్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ జాతీయ వేడుకలను చేవెళ్ల నగర శాఖ అధ్యక్షులు శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9th రోజున ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులతో ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తరించి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిన ఏబీవీపీ అని అన్నారు. దేశంలో జాతీయ జెండాకు అవమానించిన , ఎత్తిన జెండాను కిందికి దించి నల్ల జెండాను ఎగరవేసిన రాడికల్స్ మరియు నక్సలైట్లను సైతం ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన ఏబీవీపీ కార్యకర్తలు ఎందరో, దేశ భావజాలు నింపడం కోసం దేశం కోసం ధర్మం కోసం నిరంతరం పోరాడే కార్యకర్తలు ఏబీవీపీ కార్యకర్తలు, వివిధ ఆయమాలు ఎస్ ఎఫ్ డి, ఎస్ ఎఫ్ ఎస్, మరియు మహిళలకు మిషన్ సాహసి కార్యక్రమాలు నిర్వహించిన సంస్థ ఏబీవీపీ, ఈ దేశానికి మరో ఆర్మీ ఏదైనా ఉందంటే కేవలం ఏబీవీపీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నితీష్ , మల్లేష్ ,శ్రీకాంత్ ,కిషోర్ శ్రీకాంత్ ,అనిల్ ,ఆకాష్ ,వెంకటేష్ , రాజేష్, రాహుల్, అశోక్, నితిన్,సంధ్య, ప్రవళిక, శిరీష ,శ్రావణి పావని, కవిత ,పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## సుడా చైర్మన్ కోమిటీరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** నగరంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా నిధులు 15 లక్షలు కేటాయించామని గత ప్రభుత్వంలో పనులు మొదలు పెట్టినప్పటికీ అసంపూర్తిగా ఉండడం జరిగిందని జగ్జీవన్ రామ్ కమిటి సభ్యుల కోరిక మేరకు టెండర్ ప్రక్రియ జరిపి పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకరయ్య, వెన్న రాజామల్లయ్య, గొర్రె రాజయ్య, దండు అంజయ్య, బండారి వేణు గోపాల్, సంపతీ అశోక్, గాజుల రాజ్ కోటి, వద్లురి లక్ష్మణ్, కాంపెల్లి కీర్తి కుమార్, దీకొండ షేకర్, కల్వాలా రాంచంద్రం, జీడీ రమేష్, గాలి అనిల్ కుమార్, మొహమ్మద్ మీరజ్, మసుమ్ ఖాన్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, దండు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన నష్టపరిహారం అందిస్తాం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం జూలై 9 (నినాదం న్యూస్):** గుమ్మడిదల పరిధిలోని సర్వే నంబర్ 109లో పరిశ్రమల ఏర్పాటు కోసం చేపడుతున్న ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ అంశంలో నష్టపోతున్న ప్రతి రైతుకి మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం భూములు కోల్పోతున్న గుమ్మడిదల రైతులు పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. టీజీఐఐసి ఆధ్వర్యంలో చేపట్టబోయే పరిశ్రమల పార్కు కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంలో న్యాయమైన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. భూసేకరణ అంశంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలపై.. జిల్లా అదనపు కలెక్టర్ మాధురితో ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించకుండా నష్టపరిహారం అంశంలో తుది నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లి.. రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమెకు తెలిపారు.

అప్పటివరకు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, బలవంతంగా సంతకాలు తీసుకోవద్దని సూచించారు. రైతులు సైతం భయాందోళనలకు.. అపోహలకు గురికావద్దని కోరారు. రైతులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, అంజి యాదవ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు నీటి సౌకర్యం కల్పించి దాతృత్వాన్ని చాటుకున్న శేఖర్

**చేవెళ్ల జులై 9( నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలకు నీటి సౌకర్యం కల్పించి ఓ దాత దాతృత్వాన్ని చాటుకున్నాడు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులోని ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి కష్టాలు ఎదుర్కుంటున్నామని గ్రామానికి చెందిన గణపూరం శేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన దాత శేఖర్ స్వంత ఖర్చులతో నీటి పైప్ లైన్ ఏర్పాటు చేయించాడు. దీంతో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

## ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి

## చేవెళ్ల పట్టణ కేంద్రంలో ర్యాలీ నిరసన హైదరాబాద్ బీజాపూర్ హైవే దిగ్బంధం

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య







**చేవెళ్ల జులై 9(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంవత్సరం ప్రవడికరణను అపి కార్మికులకు కనీస వేతనం26వేల రూపాయల మీ చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పేర్కొన్నారు.బుధవారం అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 29 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని వాపోయాడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్ సుభాన్ రెడ్డి 4 మండలాల కార్యదర్శులు ఏం సత్తిరెడ్డి కే శ్రీనివాస్ సుధీర్, శ్రీశైలం ఇన్ సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మీనాక్షి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి బి ఓ సి జిల్లా నాయకుడు జె శ్రీనివాస్ బోనాల ప్రభాకర్ యాదగిరి లలిత అనెక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిర మహిళా శక్తి సంబురాలు



**భీమదేవరపల్లి జూలై 9 (నినాదం న్యూస్):**
బుదవారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనీ అన్నీ గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు గణంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నీ గ్రామాలలోని గ్రామ సంఘాల పాలక వర్గ సభ్యులు ఈ సి సభ్యులు మరియు సంఘాల లీడర్లు పాల్గొని గత సంవత్సరం లో (2024-2025) సాధించిన ప్రగతి గురించి. అభినందించుకోవడం మరియు ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి గ్రామ సంఘానికి సంబంధించి ఒక వికలాంగుల సంఘం ఒక కిశోరా బాలికల సంఘం మరియు ఒక వయో వృద్ధుల సంఘం ఏర్పాటు చేసుకోవాలనితిర్మాణించుకున్నాము మరియు ఒక గ్రామాఖ్య సంఘానికి సంబంధించి 18 చొప్పున ఎంటర్ ప్రైజేస్ 1రైతు ఉత్పత్తి దారుల సంఘాలు 1 పి ఎం ఎఫ్ ఏం ఈ టార్గెట్ గా పెట్టుకున్నాము మరియు ఆగిపోయిన సంఘాలను కూడా పునరుద్ధరించికోవాలని ఇంకా సాధించివలసిన ప్రగతి గురించి చర్చించుకున్నారు.ఎవరి క్లస్టర్ కు సంబందించిన సి సి లు వారు పాల్గొన్నారు మరియు మండలం లోని వి ఓ ఏ లు(గ్రామ సంఘం అసిస్టెంట్) లు పాల్గొని విజయ వంతంగ ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపు కోవడం జరిగింది అని ఎపిమ్ దేవానంద్ తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీసీలు బాల సుందర్ కర్నాకర్ సదానందం సతీష్ నాగమణి పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తోనే సాధ్యం



**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి తోనే సాధ్యమవుతుందని రచ్చ శ్రీరాములు అన్నారు. బుధవారం నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు మరువలేనివి అభినందనీయమన్నారు. ఐదు(5వ) రోజులుగా నిర్విరామంగా, విజయవంతంగా సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం రెండు రోజులుగా "52మంది" కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేసిన సేవలు అందించారు. 5వ రోజు 1000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా 700 మందికి కంటి పరీక్షలు నిర్వహణ 35 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక..350 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి చేశారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య సందర్శించిన తదనతంరం మాట్లాడుతూ... ఒక వ్యక్తి కంటి చూపు,ఒక కుటుంబాన్ని నడిపించే వెలుగైతుందని నింపుతుందని,ఈ మధ్య కాలంలో కంటి సర్జరీలు,కంటి పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి అని,ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల మూలంగా కంటి వైద్యం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఉద్దేశ్యంతో,ప్రతి పేద వాడికి కంటి సమస్యను పరిష్కరించే సంకల్పంలో బాగంగానే ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఐదు రోజులుగా 4000మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 2900కి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగిందని,1550 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తూ,మరో రెండు రోజులు(శుక్రవారం వరకు)సమయం ఉందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని తమ కంటి సమస్యలు తొలగించుకునే ప్రయత్నం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డా.అలెక్స్ గారితో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్) :** దత్తు నాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్ప చెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారత దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మచారి, చంద్రశేఖర్, బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు

- కోదాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు
- రెస్టారెంట్లో అపరిశుభ్రతను చూసి ఆగ్రహించిన ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్





**కోదాడ,జూలై 9(నినాదం న్యూస్):** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో ఆమె తన బృందంతో కలిసి పలు హెూటల్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లో, కిరాణా షాపులపై ఆకస్మిక తనిఖీలు చేశారు.పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ఉన్న లహరి హెూటల్, మురళీకృష్ణ ధాబాని తనిఖీ చేయగా వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, ఈగలతో కూడి, రిఫ్రిజిరేటర్ లో నిలువ ఉంచిన సుమారు 14,000 రూపాయల విలువ గల చికెన్ ఫ్రై,చికెన్ లెగ్ పీసెస్, చికెన్ గ్రేవీ, చికెన్ పకోడా, క్యాట్ ఫిష్, మటన్ కర్రీ, పలుమార్లు మరిగించిన సుమారు 10 లీటర్ల వంట నూనెను ఇంకా అనేక రకమైన ఆహార పదార్థాలను, హానికరమైనటువంటి రంగులను ఆహార పదార్థాలలో కలపడం గుర్తించారు.అదే పనిగా మరిగించుచున్న వంట నూనెలతో ఆహారపదార్థాలను తయారుచేసి ప్రజలకు అమ్మడం గుర్తించి హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ చట్టాన్నిఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేసారు. మరికొన్ని హెూటల్ లో విస్తృత తనిఖీ చేయగా ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్ మరియు వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన ఫుడ్ ప్రొడక్ట్స్ ని అప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. కిరాణా సూపర్ మార్కెట్లలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం, కొన్ని కిరాణా షాపులలో ఎలకలు తిరుగుతూ ఎలకల విసర్జితాలు ఆహార పదార్థాలలో కలిసి ఉండటం గుర్తించి, పదార్థాలను గుర్తించి సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించి, అధికారులు అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించారు. కొంతమంది వ్యాపారులు గుట్కా అమ్ముతున్నట్లు అనుమానం రావడంతో విస్తృత తనిఖీలు జరిపారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు గానీ పొగాకు నికోటిన్ సంబంధిత ఉత్పత్తులు విక్రయించినట్లయితే చట్టపరమైనటువంటి కేసులు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు.ఈ దాడులలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. ప్రభాకర్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్‌కు

# అతి ఉత్కృష్ట సేవా పథకం



**భూపాలపల్లి, జూలై 9 (నినాదం న్యూస్):** పోలీస్ శాఖలో గత 34 సంవత్సరా లుగా ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. పోలీసు శాఖలో 1991లో ఎస్సైగా ఎంపికయిన నరేష్ కుమార్ అంచలం చెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్. డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్ధవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో నరేష్ కుమార్ ని ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేయడం గమనార్హం. ఇంతకు ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాలంటరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులు తొందరపడి యూరియా కొనుగోలు చేయొద్దు

- ఎరువుల దుకాణాల ను పరిశీలించిన జిల్లా వ్యవసాయి అధికారి శ్రీధర్ రెడ్డి



**కోదాడ,జూలై 9(నినాదం న్యూస్):** రైతులు ఎవరు తొందరపడి యూరి యా కొనుగోలు చేయవద్దని, యూరి యా ను దశల వారీగా ఈ సీజన్ పూర్తి అయ్యేవ రకు రైతులకు కావలసినంత అందచే యుటకు ప్రణాళిక ప్రకారం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసామని జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. కోదాడ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను కోదాడ సహయ వ్యవ సాయ సంచాలకులు ప్రశాంతి కోదాడ మండల వ్యవ సాయ అధికారి పాలెం రజిని కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు .డీల ర్లకు ఎరువులు అధిక ధరలకు అమ్మకూడదని, రైతులకు సరిపడా ఎరువు లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ ను, గోదాం నిల్వలను పరిశీలించారు. నిర్లక్షం వహించిన ఎడల చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలో యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు వానకాలం సీజన్ కి సరిపడా అందుబాటులో ఉన్నాయఅని తెలిపారు. బుధవారం వరకు 16000 మెట్రిక్ టన్నులు యూరియా, 38000 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయి అన్నారు. నానో యూరియా, నానో డాప్ కూడా అన్ని ఎరువుల దుకాణాల్లో , సొసైటిల్లో అందు బాటులో ఉంచడం జరిగిందని స్పష్టం చేశారు.యూరియా అధిక మోతాదులో వాడడం వలన భూమిలో సారం తగ్గి, పంటలకు చీడపీడలు ఎక్కువగా ఆశించి పురుగు మందుల ఖర్చు పెరిగిపోతుంది. యూరియా కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడడం వలన తక్కువ ఖర్చుతో భూసారం దెబ్బతినకుండా మంచి ఫలితాలు పొందవచ్చని శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## సమ్మెకు భవన నిర్మాణ

# కార్మికుల మద్దతు



**మహాదేవపూర్ జులై 9, ( నినాదం న్యూస్):** దేశవ్యాప్త కార్మిక సంఘ మద్దతుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో కార్మికులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశవ్యాప్త బందుకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో తాము సైతం మద్దతు తెలుపుతున్నామని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, బోర్డు నుండి కార్మికులకు రావలసిన క్లైయిమ్స్ ను చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి ప్రభుత్వం తీసుకున్న మొత్తాన్ని బోర్డుకు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో సాధించుకున్న 44 లేబర్ చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోట్లుగా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని కార్మికుల హక్కుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినక్కు తగ్గకుండా ఈ సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊదరి గట్టయ్య, ఆయిల్ సాంబమూర్తి, అర్జయ్య, సందీప్, వెంకన్న, ఓలి, లక్ష్మణ్, సారయ్య, మహేష్, మధు తోపాటు పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- కాంప్లెక్స్ హెచ్ఎం జాటోత్ రాంసింగ్



**మహాముత్తారం, జూలై 08(నినాదం):** మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కాంప్లెక్స్ పరిధి పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తానని కాంప్లెక్స్ హెచ్ఎం జాటోత్ రామ్‌సింగ్ అన్నారు. మంగళవారం మహాముత్తారం పాఠశాలల సముదాయ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యలో బడి మానివేసిన విద్యార్థులకు విద్యనందించేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్ మంజూరి అయ్యిందని, తద్వారా మండలంలోని యువతీ యువకులు పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు ఒకే సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించవచ్చున్నారు. ఈ విద్య విధానం ద్వారా గతంలో పదవ తరగతి ఫెయిల్ అయిన వారు మళ్లీ పదవ తరగతి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సాధించిన విద్యార్హత రెగ్యులర్ చదువులకు సమానంగా అర్హత కలిగి ఉంటుందని అన్నారు. మహాముత్తారం ఓపెన్ స్కూల్ సొసైటీ స్టడీ సెంటర్ నుండి పరీక్ష రాయగోరు వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీలకు దివ్యాంగులకు ఫీజు రాయితీ ఉంటుందని ఆయన తెలిపారు.

# ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**మహాదేవపూర్. జులై9,(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏ బి వి పి )77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,అఖిల భారత విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో ఏ బి వి పి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారతదేశంలో జాతీయ భావజాలం కలిగిన అతి పెద్ద విద్యార్థిసంఘంగా ఏబీవీపి 1948లో స్థాపించబడిందని వివరించారు. అధికారికంగా 1949, జూలై 9న నమోదు చేశారని ప్రపంచములో అతి పెద్ద విద్యార్థి సంస్థగ ఎబివిపి అవతరించిందన్నారు,అదే విధంగా దేశ భక్తి విజ్ఞానం సేవా భావం కలిగి ఉన్న సంస్థ ఏబీవీపీ అవతరించిందన్నారు,నేటికి కోట్లాది మంది విద్యార్థులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దిన శక్తి వంతమైన విద్యార్థి శక్తిగా ఏబీవీపీ అవతరించిందని ప్రతి సమస్యను తనదిగా భావించి పరిష్కారానికి పోరాడే సంస్థే ఎబివిపి అన్నారు. తెలంగాణ ఉద్యమములో ఎబివిపి కీలకమైన పాత్ర పోషించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రములో విద్యార్థులు ఏ బి వి పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీలు అనివార్యం



**చింతపల్లి, జూలై9 (నినాదం న్యూస్) :** ఉద్యోగాలు చేస్తున్న ప్రతి ఒక్కరికి బదిలీలనేవి సహజంగా జరుగుతూనే ఉంటాయని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అన్నారు. దేవరకొండ డిపో నుంచి బదిలీపై వెళ్లిన వారిని బుధవారం ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సూచించారు. దేవరకొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న మెకానిక్ లు కే.ఎస్. రెడ్డి(యాదగిరిగుట్ట), మోతిలాల్(కోదాడ) కు లీడింగ్ హ్యాండ్ ప్రమోషన్ పై వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మరో లీడింగ్ హ్యాండ్ కృష్ణయ్య మిర్యాలగూడ డిపోకు బదిలీపై వెళ్తున్నారని, నల్గొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న యాదగిరి లీడింగ్ హ్యాండ్ ప్రమోషన్ తో దేవరకొండకు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిపోకు వారు అందించిన సేవలను కొనియాడారు. మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీరు వెలుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒపెన్ స్కూల్ సొసైటీ కరపత్రం ఆవిష్కరణ



**మహాముత్తారం, జూలై 09(నినాదం):** మహాముత్తారం మండల వనరుల కేంద్రంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కరపత్రం ఆవిష్కరించారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామ్ సింగ్, ప్రభాకర్, ఇందిరా క్రాంతి పథం ఏపీఎం, ఎం ఆర్ సి సిబ్బంది కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బడి మానేసిన పిల్లలు, మహిళా సంఘంలో చేరిన సభ్యులు ఆయా యువజన సంఘాల సభ్యులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏర్పాటు చేసిన సమావేశంలో 273 మంది పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదవకుండా వివిధ కారణాల రీత్యా మధ్యలో మానివేసిన వారు ఉన్నట్లు వీరిలో ఈ విద్యా సంవత్సరంలో 93 మందిని నమోదు చేపించి ప్రతి ఆదివారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ సెంటర్ ఏర్పాటు చేసి తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని 6 7 8 వరకు చదివి బడి మానేసిన పిల్లలు, వయోజనులు పదవ తరగతిలో నమోదు చేసుకోవాలని పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన పిల్లలు ఇంటర్మీడియట్ లో ఈనెల 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు ఇందుకోసం రికార్డ్ షీట్ ఆధార్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రం ఇంటర్ అడ్మిషన్ కోసం పదవ తరగతి టీసి కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## మేడిగడ్డ బ్యారేజ్‌కు

# భారీగా వరద నీరు

**మహాదేవపూర్ జూలై 9, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజ్ ( లక్ష్మీ బ్యారేజ్)కు భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. బుధవారం నీటిపారుదల శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో బుధవారం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద 2,41,530 క్యూసెక్కుల నీరు వస్తుందని అదే స్థాయిలో పూర్తిగా ప్రాజెక్టులోని 85 గేట్లు ఎత్తి నీటిని క్రిందికి వదులుతున్నట్లు వారు వివరించారు. దీంతో క్రింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.



# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలను ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్కకు స్థానిక నాయకులు గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , తాడ్వాయి మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ, మాజీ ఎంపిటిసి బత్తిని రాజు గౌడ్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , మండల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంసంబురాలు



**కోదాడ(అనంతగిరి),జూలై 9(నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా ఇందిరా మహి ళా సంబరాలను అన్ని గ్రామాల గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. త్రిపురవరం, అనంతగిరి, అమీనాబాద్ గ్రామాలలో ఈ కార్యక్రమాలకు ఏపీఎం లక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళలు చురుకుగా పాల్గొనడం శుభసూచకమని అన్నారు.అనంతగిరి మండలంలో నూతన స్వయం సహాయక బృందాల నిర్మాణాలతో ప్రతి ఇంటి నుండి మహిళను స్వయం సహాయక బృందంలో చేర్పించాలని ఆమె సూచించారు.15 ఏళ్ల నుండి 18 ఏళ్ళు కలిగిన కిశోర బాలికల తో కూడా స్వయం సహాయక బృందాలను నిర్మించి,వారికి శిక్షణ ఇచ్చి,అందరిని నాయకురాలిగా తీర్చిదిద్దాలని వారు కోరారు.సంస్థగత్ నిర్మాణములో శిక్షణ ను ఇప్పించి స్వయం సహాయక బృందం సభ్యురాలు అందరూ కూడా ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ లో లోన్స్ తీసుకొని మళ్ళీ రికవరీ కూడా సక్రమంగా చేయాలని పేర్కొన్నారు.తీసుకున్న లోన్స్ తో సరికొత్త ఆలోచనలతో కొత్త గా వినూత్నంగా మంచి ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకుంటూ ఆర్థికంగా ముందుకు పోతూ మహిళలందరికీ కోటీశ్వరులుగా తీర్చిదిద్దే యజ్ఞంలో భాగస్వామం కావాలని ఆమె పేర్కొన్నారు.అనంతరం వారు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా చల్వాయి జవహర్ నగర్‌లోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి ప్రారంభించారు. ప్రతి పాఠశాలకు 10 కంప్యూటర్లు, ఒక ప్రింటర్ అందజేసిన ఆరెపల్లి అగ్రికల్చర్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంబటి శ్రీజన్, కాకతీయ కళ పీఠం ఫౌండర్ ప్రెసిడెంట్ ఏ శ్రీధర్ రాజును అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ జవహర్ నగర్ ప్రిన్సిపల్ కృష్ణ, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి స్పెషల్ ఆఫీసర్ వెంకట లక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సార్వత్రిక సమ్మె

- హక్కుల కోసం నినదించిన గొంతుకలు
- సమ్మెలో పాల్గొన్న వందలాది మంది కార్మికులు



**కోదాడ,జూలై 9(నినాదం న్యూస్):** ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కోదాడలో చేపట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం విజయవంతం అయింది. వందలాది మంది కార్మికులు రోడ్డుపై భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హక్కుల కోసం తమ గొంతుకలతో నినదించారు.కార్మిక సంఘాల జెండాలతో ప్రయాణం రెప రెప లాడింది. వాణిజ్య, వ్యాపార సంస్థలు బంద్ చేయించారు. ప్రజాసంఘాల కళాకారులు ఆట.. పాటలతో ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. డివిజన్ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పలు సంఘాల,రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల సిఐటియు నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ ....బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తిసుక వచ్చిందన్నారు వాటిని కార్మిక వర్గాల హక్కులను హరించినట్లేనని అన్నారు కార్మికులందరూ సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంతవరకు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

